లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్ పేట్, మే 7: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా భవన్లో 127 మంది అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలు కూడా సరిగ్గా నెరవేర్చడం లేదని ఆమె ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరేవరకు ప్రజల పక్షాన పోరాడుతామని ఆమె తెలిపారు. గతంలో మహిళల కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన పథకాలన్నింటిని ఎందుకు ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ కిట్టును కూడా రద్దు చేశారని ఆమె పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మి చెక్‌లు ఇస్తున్నారు, సరేగాని చెక్కులు ఇచ్చిన వాళ్లకు తులం బంగారం ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల తహసీల్దార్ ఇందిరా దేవి, కమిషనర్ సరస్వతి, డీటీ వైపాల్ రెడ్డి, భాగ్యనగర్ రైతు సహకార బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి: ఎమ్మెల్యే



జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కటిక రెడ్డి అరవింద్ రెడ్డి

వనస్థలిపురం, మే 7 : ఎల్.బి నగర్ నియోజకవర్గ పరిధి బీఎన్.రెడ్డి నగర్ డివిజన్లో పలు కాలనీలలో అంతర్గత సీసీ, బీటీ రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ దేవరాయనగర్, బీఎన్.రెడ్డి నగర్ కాలనీ, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, సచివాలయ నగర్, హరిహరపురం కాలనీ, వైదేహినగర్ నార్త్ కాలనీ, సాయిరాం నగర్ కాలనీ, విజయపురి ఫేస్ 1, ఫేస్ 2, గాయత్రినగర్ బ్యాంకు కాలనీ, టీచర్స్ కాలనీ ఫేస్ 2, వెంకటేశ్వర కాలనీ, గాయత్రినగర్, గాయత్రినగర్ ఫేస్ 4, విజయనగర్ కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, గాయత్రినగర్ ఫేస్ 2 కాలనీ లలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. శివసింధు చౌరస్తా నుండి మెడికల్ హెల్త్ కాలనీ వరకు బీటీ మెయిన్ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ ప్రతిపాదనలపై స్పందించిన కమిషనర్ త్వరలోనే నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బీఎన్.రెడ్డి నగర్ బీఆర్ఎస్ పార్టీ డివిజనల్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి ఉన్నారు.

హయత్ నగర్ బస్టాండ్‌లో మాక్ డ్రిల్‌లో పాల్గొన్న రెవెన్యూ సిబ్బంది, ప్రయాణికులు

బాలాపూర్ చౌరస్తాలో మాక్ డ్రిల్‌లో పాల్గొన్న మీర్‌పేట్ సీఐ నాగరాజు, తహసీల్దార్ ఇందిరాదేవి, కమిషనర్ జ్ఞానేశ్వర్, తదితరులు

హయత్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో మాక్‌డ్రిల్

- ప్రజల్లో అవగాహన కల్పించిన అధికారులు

హయత్‌నగర్, మే 7 :ఉగ్రవాద ప్రతీకార చర్యలు నేపథ్యంలో దేశంలోని ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని హయత్‌నగర్ మండల తహసీల్దార్ కె.జానకి సూచించారు. బుధవారం హయత్ నగర్ లోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తహసీల్దార్ కె. జానకి, హయత్ నగర్ ఫైర్ స్టేషన్ అధికారి యాదగిరి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గట్టుమల్ల, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మాకుడ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ప్రాంగణంలో ఫైర్ వాహనం యొక్క సైరన్ మోగడంతో ప్రజలు నేలపై కూర్చొని ఉండిపోయారు. మరికొందరు వీధుల్లోకి పరిగెత్తుకెళ్లి అపార్ట్మెంట్లోని సెల్లార్లలో తలదాచుకున్నారు. విజయవాడ జాతీయ రహదారిపై వాహనదారులు తమ వాహనాలను నిలిపివేసి మాకు డ్రిల్‌కు సహకరించారు. కొద్దిసేపటి అనంతరం ఫైర్ వెహికల్ సైరన్ ఆపడంతో ప్రజలు మళ్లీ యధావిధిగా ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అనుకోని పరిస్థితుల్లో ఉగ్రవాదులు దాడులకు పాల్పడితే జనం రద్దీగా ఉన్న ప్రదేశాల్లో ఉన్నచోటనే ప్రజలు కూర్చొని ఉండాలని, వీలున్నచోట అపార్ట్మెంట్లు, బలవంతమైన సెల్లార్లు లోపలికి వెళ్లి తలదాచుకోవాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజల్లో అవగాహన కల్పించడానికి మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతదేశ ఆర్మీకి సంఘీభావంగా పోలీసు సిబ్బంది ఎల్లవేళలా తగిన విధంగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

బాలాపూర్ చౌరస్తాలో..

బడంగ్ పేట్, మే 7: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వమిచ్చిన ఆదేశాల మేరకు బాలాపూర్ చౌరస్తాలో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రమాదాలు జరిగినప్పుడు మనకు మనం ఎలా రక్షించుకోవలన్న అంశంపై మీర్ పేట్ సీఐ నాగరాజు ప్రజలకు అవగాహన కల్పించారు. గాయపడిన వారిని ఎలా రక్షించుకోవాలో మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. సైరన్ మోగినప్పుడు ఎవరూ బయటికి రాకూడదని సూచించారు. సాధ్యమైన మేరకు అలాంటి సమయంలో ఎవరు బయటికి రాకూడదని అవగాహన కల్పించారు. యుద్ధ సమయంలో అనుసరించవలసిన వ్యూహాలను, ఎత్తుగడలను, మెళకువలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ తహసీల్దార్ ఇందిరా దేవి, కమిషనర్ జ్ఞానేశ్వర్, డీటీ వైపాల్ రెడ్డి, అగ్నిమాపక సిబ్బంది, ఐడ్రా సిబ్బంది, ఎన్‌సీసీ, పోలీసులు పాల్గొన్నారు.

పోతులూరి వీర బ్రహ్మంగారి కాలజ్ఞానం గొప్పది

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనచారి, బీసీ కమిషన్ జాతీయ మాజీ సభ్యులు ఆచారి, తదితరులు

బడంగ్ పేట్, మే 7: మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనం చెరువు సమీపంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడిన మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద 332వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి, ,మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వీర బ్రహ్మం గొప్ప తత్వవేత్తని వారు కొనియాడారు. రాబోవు కాలంలో ఏమి జరుగుతుందో ముందే చెప్పిన మహానుభావుడు వీరబ్రహ్మం గారు అన్నారు. ఈ దేశానికి గొప్ప తత్వశాస్త్రాన్ని అందించిన మహనీయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ పసునూరి భిక్షపతి చారి. విగ్రహదాత నరేందర్ చారి, రాగి ఫణి, అశోక్ చారి, రాపల్లి కృష్ణమాచారి, ఫిరంగి స్వర్ణ చారి, ఈశ్వరోజు వేణు చారి, వల్లోజు బ్రహ్మచారి, దయానంద చారి. దంతోజు ప్రభాకర్ చారి, చంద్రశేఖర్ చారి, శివకుమార్ చారి, భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్ గుడిసె వాసులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

సాయినగర్ గుడిసె వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

మన్సూరాబాద్, మే 7: ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇండ్లను కోల్పోయిన సాయినగర్ గుడిసె వాసులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి సాయినగర్ గుడిసెల్లో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులను బుధవారం మరోసారి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాధితులకు ప్రభుత్వం తరఫున అందాల్సిన సదుపాయాలు ఇప్పించే బాధ్యత తనదే అన్నారు. అగ్నిప్రమాదంలో ఇళ్లను కోల్పోయిన వారికి తక్షణ సహాయం కింద రూ. 8 వేలను అందజేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇప్పటికే కొందరు దరఖాస్తు చేసుకున్నట్టు తెలిసిందని, మిగతావారు సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కలెక్టర్‌తో మాట్లాడి ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టుకునే విధంగా ఆర్థిక సహాయం అందింపజేస్తానన్నారు. మంటల్లో కాలిపోయిన ఇంటి పట్టాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పట్టాలు లేని వారికి ప్రతి ఒక్కరికి పట్టాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన బాధితులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సుజాత, డీఈ నీలిమ, నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, నాయకులు చెరుకు ప్రశాంత్ గౌడ్, సతీష్ యాదవ్, చందు, శ్యామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజల్లో సబితా ఇంద్రారెడ్డి

సబితా ఇంద్రారెడ్డి సన్మానిస్తున్న నిర్వాహకులు

బడంగ్ పేట్, మే 7: మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వాసవీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భక్తులందరికీ వాసవీ మాత జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆమె కోరుకున్నారు. నికార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం చైర్మన్ వేరేటి పల్లి శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు పచ్చి పులుసు శ్రీరామచంద్ర మూర్తి, బీఆర్ఎస్ మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, మదారి రమేష్, సిద్దాల భారత్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, సోషల్ మీడియా కన్వీనర్ వీర రాఘవరెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్, కోశాధికారి వెంకటేశ్వర్లు, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నల్ల శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

డాక్టర్ పి సురేష్ బాబు, ప్రిన్సిపాల్

హయత్ నగర్, మే 7 : 2025-26 విద్యా సంవత్సరానికి హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'దోస్త్-25' ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరానికి మొత్తం కోర్సులలో కలిపి 840 సీట్లు అందుబాటులో ఉన్నాయని, కోర్సులవారీగా సీట్ల వివరాలు బీఎ ఇంగ్లీష్ మీడియం- 120సీట్లు, బీఎ తెలుగు మీడియం - 120 సీట్లు , బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ - 240 సీట్లు, బీబీఏ కోర్సులో - 60 సీట్లు , బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ - 180 సీట్లు, బీఎస్సీ లైఫ్ సైన్సెస్ - 120 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళాశాలలో సువిశాల ప్రాంగణంలో విశాలమైన తరగతి గదులలో, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ టీచింగ్ సదుపాయాలు, అత్యంత అనుభవజ్ఞులైన అధ్యాపకులు, జాతీయ స్థాయిలో ఎన్ ఏ ఏ సి, ఐ ఎస్ ఓ గుర్తింపుతో అత్యున్నత విద్యా ప్రమాణాలలో రంగారెడ్డి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. అత్యుత్తమ గ్రంథాలయం, జాతీయ, అంతర్జాతీయ క్రీడల కోసం శిక్షణ, ఎన్ సీ సి (నావీ) క్యాడేట్లు ప్రతి సంవత్సరం రాష్ట్రపతి పరేడ్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. నిరుపేద విదార్థులకు వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆర్థిక ప్రోత్సాహం అందిస్తామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌కు అతి సమీపంలోనే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వ వసతిగృహం వేర్వేరుగా హాస్టల్ సౌకర్యం కలదని తెలిపారు. దోస్త్ వెబ్సైట్ https://dost.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, కళాశాల కోడ్: 2037 , దోస్త్ వెబ్సైట్లో దరఖాస్తు చేసేటప్పుడు, వెబ్ ఆప్షన్ ఇచ్చేటప్పుడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి కళాశాలలో అడ్మిషన్ పొందాలని కోరారు. దోస్త్ ఫస్ట్ ఫేస్ మే 21, 2025 లోగా దోస్త్ ద్వారా అడ్మిషన్ కోసం రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ ఇచ్చి సీటు పొందాలని,మిగతా వివరాలకు దోస్త్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి. నరసింహ, సెల్ : 9948985954 ద్వారా సంప్రదించాలని సూచించారు.

కొత్త రేషన్ కార్డుల కోసం 'మీ సేవ'లో 18,121 దరఖాస్తులు

నర్సింగ్ రాజ్, ఏఎస్ఓ

మలక్ పేట, మే 7: మలక్ పేట సర్కిల్ -1 పరిధిలో కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ ద్వారా 18121 దరఖాస్తులు, ప్రజావాణి ద్వారా 133 దరఖాస్తులు వచ్చినట్లు సర్కిల్ వన్ అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి ఏఎస్ఓ నర్సింగ్ రాజ్ తెలిపారు. ముటేషన్ల కోసం(రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్ల నమోదు) 25,403 ఆర్జీలు రాగా, 19 వేల యూనిట్లు యాడ్ అయినాయని ఆయన తెలిపారు. సర్కిల్ వన్ పరిధిలో మొత్తం 68,868 కార్డులు ఉండగా, అందులో 63,774 ఎఫ్ఎస్‌సీ కార్డులు, 3,889 అంత్యోదయ కార్డులు, 1,205 అన్నపూర్ణ కార్డులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మలక్ పేట నియోజకవర్గం లో 5,013, యాకత్ పుర నియోజకవర్గంలో 10,897, సైదాబాద్ లో 2,211 కార్డులు ఉన్నాయని, కొత్త కార్డుల కోసం సర్కిల్ వన్ పరిధిలో 18,121 దరఖాస్తులు రాగా, 4,583 ఎంక్వయిరీలు పూర్తయినవని ఆయన తెలిపారు. అంత్యోదయ కార్డుపై 35 కిలోల బియ్యం, కిలో పంచదార రూ.13.50 లకు ఇవ్వబడుతుందని, అన్నపూర్ణ కార్డుపై 10 కిలోల బియ్యం, అన్ని కార్డులకు ఐదు కిలోల గోధుమలు రూ.7లకు కిలో చొప్పున ఇవ్వబడతాయని ఆయన వివరించారు. ప్రభుత్వం ప్రజా పంపిణీ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్నబియాన్ని అమ్ముకుంటే కార్డులను రద్దు చేస్తామని ఏఎస్ఓ నర్సింగ్ రాజ్ హెచ్చరించారు.

సబితా ఇంద్రారెడ్డి నిర్దోషిగా తేలడంతో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

సబితా ఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మహేశ్వరం బీఆర్ఎస్ నాయకులు

సబితా ఇంద్రారెడ్డికి స్వీట్ బాక్స్ అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

ఎన్టీఆర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

బడంగ్ పేట్, మే 7: ఓబులాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా తేల్చడంతో మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకుడు కర్రోల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో సబితా ఇంద్రారెడ్డి నివాసంలో ఆమెను కలిశారు. సంబంధం లేకుండానే 15 సంవత్సరాలుగా నిరీక్షణకు కోర్టు శుభం కార్డు వేసిందన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మునగపాటి నవీన్, దుడ్డు కృష్ణ, కాడమోని ప్రభాకర్, మిద్దింటి సురేష్, తెల్జిరి శ్రీశైలం, సంజయ్, కటికల మహేందర్, తదితరులు ఉన్నారు.

కందుకూరు, మే 7: తన వెన్నంటి ఉన్న ప్రజలకు నిరంతరం అండగా ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఓఎంసీ కేసులో సీబీఐ కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో బుధవారం మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి ఆమెను కలిసి స్వీట్లు తినిపించి పుష్పగుచ్ఛం అందజేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఎన్నికల సమయంలో ఈ కేసును ఆసరాగా తీసుకొని ప్రతిపక్షాలు తనపై తప్పుడు ప్రచారం చేశాయన్నారు. అవినీతి

మీర్‌పేట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితాఇంద్రారెడ్డికి స్వీట్ బాక్స్ అందజేస్తున్న మురుకుంట్ల అరవింద్ శర్మ, తదితరులు

పరురాలని, జైలుకు పోతుందని తనపై ఆరోపణలు చేసినప్పటికీ తన వెన్నంటే ఉండి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ తప్పు చేయకపోయినా నిందితురాలుగా చేర్చినందుకు బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఏ తప్పు చేయలేదని రుజువైందని ఆనందం వ్యక్తం చేశారు. ఇకమీదట మరింత కష్టపడి ప్రజలకు సేవ చేస్తానని వివరించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్కేపురం, మే 7: మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిని ఓబులాపురం మైన్స్ కేసులో సీబీఐ కోర్టు నిర్దోషిగా తీర్పునిచ్చినందుకు మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ బుధవారం మీర్‌పేట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి స్వీట్ బాక్స్ అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా మైసమ్మ ఆలయ మాజీ చైర్మన్ గొడుగు శ్రీనివాస్, రాజు నాయక్, సోహెల్, చండిశ్వర్, సునీల్ నాయక్, అంజయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే పురం, మే 7: మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఓబులాపురం మైన్స్ కేసులో కోర్టు నిర్దోషిగా తీర్పు ఇవ్వడాన్ని హర్షిస్తూ బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, నాయకులు సాజిద్, మహేందర్ రెడ్డి, ఖిలా మైసమ్మ ఆలయ మాజీ చైర్మన్ గొడుగు శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధగోని వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు కొండ్రు శ్రీనివాస్, కంచర్ల శేఖర్, మురళీధర్ రెడ్డి, శ్రీరాములు, బండారి మల్లేష్, సోషల్ మీడియా ఇన్ చార్జి శివ నాయక్, వీరాస్వామి, గణేష్ నాయక్ పాల్గొన్నారు.

అరుణాచల గిరి ప్రదక్షిణకు దిల్‌సుఖ్‌నగర్ నుంచి స్పెషల్ బస్సులు

ఎల్బీనగర్, మే 7: తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణకు హైదరాబాద్ -2 దిల్‌సుఖ్‌నగర్ నుంచి స్పెషల్ బస్సులు నడుపబడుచున్నట్లు డిపో మేనేజర్ కృష్ణ మూర్తి తెలిపారు. మే 10న రాత్రి 7:00 గంటలకు దిల్ సుఖ్‌నగర్ నుంచి బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా అరుణాచలం చేరుకుంటుంది. తిరిగి 12న మధ్యాహ్నం అరుణాచలంలో బయలుదేరి 13న ఉదయం 6.00గ.o.లకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఒక్కరికి టికెట్ చార్జీ రూ.3900/- ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. టికెట్ బుకింగ్ www tgsrtcbus.in website ద్వారా కానీ లేదా దగ్గర లో నున్న ఏటీబీ ఏజెంట్ వద్ద కానీ రిజర్వేషన్ చేసుకోగలరు. వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ noలు.9959444165, 9666350995, 7382838010, 9959226249.

ఘనంగా వాసవీ మాత జయంత్యుత్సవాలు

వాసవీ మాత జయంత్యుత్సవాల్లో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, తదితరులు

చంపాపేట, మే 7: కన్యకా పరమేశ్వరి దేవి జయంతి మహోత్సవాల్లో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో లింగోజిగూడ డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం వాసవీ కన్యకా పరమేశ్వరి దేవికి మహా అభిషేకం, గణపతి హోమం, సుమారు ఆరువందల మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాన్ని నవీన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి జయంతి సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, అమ్రాబాద్ మాజీ జెడ్పీటీసీ డాక్టర్ చిక్కుడు అనురాధ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించినట్లు జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ పసునూరి శ్రీనివాస్ గుప్తా తెలిపారు. దాతల సహకారంతో అమ్మ వారి జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. కుంకుమార్చనలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జయంతి ఉత్సవంలో చంపాపేట, హస్తినాపురం, కర్మన్ ఘాట్, బడంగి పేట్ పలు ప్రాంతాల నుండి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గందె సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్ కుమార్ గుప్తా, కోశాధికారి వనపర్తి బద్రీనాథ్ గుప్తా, జిల్లా వాసవీ అధ్యక్షులు బచ్చు మహేష్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు దుదిళ్ల రమాదేవి, ప్రధాన కార్యదర్శి కొండూరు రాధిక, కోశాధికారి తేరేటిపల్లి విజయలక్ష్మి, జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్లు నీలా మధుసూదన్ గుప్తా, పద్మ రాము గుప్తా, చీకటి మల్ల కవిత, వీర బొమ్మ రజిత, నీలటి ధనుంజయ, మునగ కవిత, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామివారి ఆరాధన మహోత్సవంలో..

ఎల్బీనగర్, మే 7: మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి 332 వ ఆరాధన మహోత్సవం సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకార మార్కెట్‌లో ఆరాధన మహోత్సవం , ద్వాదశాక్షర హోమం నిర్వహించి అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మ